

# పోడు పట్టాలు ఏవి?

- ఆదివాసులను మోసం చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం
- కవిత, బీ.ఎల్. సంతోష్ అరెస్టు కాకుండా ఒప్పందం
- సంపద కోసమే పనిచేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- బిఎస్పి పేదలకు న్యాయం కోసం పోరాడుతుంది
- బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్
- పాల్వంచ పట్టణంలో బీఎస్పీ జిల్లా కార్యాలయం ప్రారంభం
- జిల్లా ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం

**శామ్, డిసెంబర్05(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ ప్రభుత్వం నవంబర్ 15లోగా పోడు పట్టాలిస్తామని చెప్పి నెల రోజులవుతున్నా గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఎందుకు ఇవ్వడంలేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. పోడు భూముల సర్వే పేరుతో భూముల లెక్కింపులు జరుగుతున్నాయి తప్ప పట్టాలు ఇవ్వడంలేదని విమర్శించారు. సర్వేల పేరుతో అమాయక ఆదివాసులు, అటవీ అధికారులకు మధ్య గొడవలు పెట్టిస్తుందని ప్రభుత్వాన్ని తప్పుబట్టారు. తెలంగాణ ప్రజలందరిని విద్య, ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి మోసం చేసినట్టే ఆదివాసులను మోసం చేస్తున్నారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సిబిఐ, సిట్ రహస్య ఒప్పందం కుదుర్చుకున్నాయని ఆరోపించారు. బిఎల్ సంతోష్ కోసం బిజెపి ప్రభుత్వం, కవిత కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం కాపాడుకోవాలని ప్రయత్నిస్తున్నాయని పేర్కొన్నారు. సిబిఐ ఎఫ్ఐఆర్‌లో పేరు ఉందని చెప్పి, ఇపుడు కవితకు అందించిన ఎఫ్ఐఆర్‌లో ఎందుకు పేరు తొలగించారని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం ఎమ్మెల్యేలను కొనడానికి తీసుకునే శ్రద్ధ,బిసిలకు న్యాయం చేయడంలో చూపడం లేదన్నారు. బిసి కులగణన చేయడం లేదన్నారు. అందుకు తెలంగాణ రాష్ట్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బిసిల న్యాయం కోసం మహా ఉద్యమం చేపట్టిందని, నేడు హైదరాబాద్‌లో బిసి రిజర్వేషన్ల కోసం మేధావుల రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు వారి సంపద కోసం పోరాటం చేస్తుంటే, బిఎస్పి పేదలకు న్యాయం కోసం పోరాడుతుందని స్పష్టం చేశారు. పర్ణశాలలో భద్రాచలం నియోజకవర్గ ఉపాధ్యక్షులు నాగరాజు ఇటీవల ప్రమాదానికి గురై మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి,అన్నివేళలా కుటుంబానికి తోడుంటామని మాటిచ్చారు.అనంతరం పాల్వంచ పట్టణంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్,జిల్లా అధ్యక్షుడు మడకం ప్రసాద్, జిల్లా ఇంచార్జ్ గంధం మల్లికార్జున్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జున్ను రవి, జోనల్ మహిళా కన్వీనర్ రజిత, జిల్లా మహిళా కన్వీనర్ ఆదిలక్ష్మి, ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.











## కుటుంబ సమేవతంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకున్న కొల్లు పద్మ

**శామ్, డిసెంబర్05(కెరటం ప్రతినిధి)**

విజయవాడలో ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ, బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కొల్లు పద్మ దంపతులు పసుపు కుంకుమ పూలతో చీర గాజులు సమర్పించి అందరం ఆయురారోగ్యాలతో పసుపు కుంకుమలతో పిల్లాపాపలతో సిరి సంపదలతో బాగుండాలి అని అమ్మవారిని వేడుకొన్నారు. అనంతరం మంగళగిరి కొండపై ఉన్న పానకాల నరసింహస్వామి వారి ఆలయంలో, కింద ఉన్న లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో వినాయక అయ్యప్ప సుబ్రహ్మణ్య స్వామి వార్ల దగ్గర దీపాలు వెలిగించి పానకాల స్వామికి పానకం సమర్పించారు. అమరావతిలో ఉన్న క్రిష్ణ నదిలో స్నానమాచరించి దీపాలు వొదిలి సోమేశ్వర స్వామిని అమ్మవారిని వారిని దర్శించుకున్నారు.





## ఘనంగా లయన్ సి.హెచ్.వి శివప్రసాద్ జన్మదిన వేడుకలు

**శామ్, డిసెంబర్05(కెరటం ప్రతినిధి)**

లయన్ పిఎంజేఎఫ్ సి.హెచ్.వి శివప్రసాద్ వి.డి.జి 1 జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలంలోని వారి నివాసానికి వెళ్లి పలువురి ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్, కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, లక్మిదేవిపల్లి మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

